# బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రతిభావంతులైన ఎస్సీ విద్యార్థులకు ఘన సన్మానం





**హైదరాబాద్, జూలై 12 (నేటి దర్శిని):**
షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో, బెస్ట్ అవైలబుల్ స్కూల్ (దీూా) పథకం ద్వారా విద్యనభ్యసించి 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 55 మంది విద్యార్థిని, విద్యార్థులకు హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ భవన్‌లో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సన్మాన పత్రాలు, మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సీ అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, తహసీల్దార్ విష్ణు సాగర్ మాట్లాడుతూ, నిరుపేద ఎస్సీ కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అర్హులైన విద్యార్థులకు ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్న ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం సేవలను వారు అభినందించారు. ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్ బాబు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలే తమ సంఘానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధి, సామాజిక చైతన్యం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని, పేద విద్యార్థులకు అండగా నిలవడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం నగర ఉపాధ్యక్షుడు కుర్మ మహేందర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి స్టాలిన్, నాయకులు దాసరి యాదగిరి, భాస్కర్, రాపాక అశోక్, ఆలేటి బాలమణి, పాకాల అశోక్, మిద్దె లింగం, సంగం మహేష్, శేఖర్, కిరణ్ మహారాజ్, దేశాపాక గోవర్ధన్, ఎల్లం కుమార్, పోతరాజు ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

- "సమాజానికి నిజమైన సేవ అంటే కష్టాల్లో ఉన్న మనిషికి చేయూత ఇవ్వడమే."
- 8 ఏళ్లుగా దారితప్పిన అభాగ్యుడిని కుటుంబ సభ్యులకు చేర్చిన పాత్రికేయుడు ఎండి అజీమ్ తన బృందం జంపాల జానకిరామ్, మరియు పాలకొండ ప్రవీణ్




**మిడ్జిల్,జులై12, ( నేటి దర్శిని ప్రతినిధి ):**
నారాయణపేట జిల్లాకు చెందిన గడ్డం బాలరాజు గత 8 సంవత్సరాలుగా మతిస్థిమితం కోల్పోయి హైదరాబాద్ నగరంలో దారితప్పి తిరుగుతూ అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నాడు.

ఈ విషయాన్ని గమనించిన పత్రికా విలేఖరి ఎండి అజీమ్ మానవత్వంతో స్పందించి బాలరాజును చేరదీసి, అతని వివరాలను ఓర్పుగా సేకరించారు. అనంతరం పలువురు స్థానికుల సహకారంతో కుటుంబ సభ్యులను గుర్తించి వారికి సమాచారం అందించారు.ఎన్నో సంవత్సరాలుగా తమ కుటుంబ సభ్యుడి కోసం ఎదురు చూస్తున్న బంధువులకు ఈ సమాచారం అందడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒక నిరుపేద, దారితప్పిన వ్యక్తికి అండగా నిలిచి అతడిని కుటుంబానికి చేరువ చేయడంలో ఎండి అజీమ్ చేసిన సేవపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

మానవత్వం ఇంకా బతికే ఉందని చాటిచెప్పిన ఈ సంఘటన పలువురికి ఆదర్శంగా నిలిచింది.

## భద్రకాళి దేవాలయంలో శాకాంబరి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఉమ్మడి వరంగల్ జూలై 12 (నేటి దర్శిని బ్యూరో):**
వరంగల్ నగరంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ భద్రకాళి దేవాలయంలో ఈనెల 15 నుంచి 29 తేదీ వరకు నిర్వహించనున్న శాకాంబరి నవరాత్రి మహోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు వేలాదిగా భక్తులు తరలించే అవకాశం ఉన్న నేపథ్యంలో దర్శనం, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం ,క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

## నూతన వినాయక బజాజ్ టూ వీలర్ షోరూం ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



**కొత్తపేట, జూలై 12 (నేటి దర్శిని):**
కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక బజాజ్ టూ వీలర్ షోరూంను కొత్తపేట మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం ఉపాధి అవకాశాల పెరుగుదలకు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. షోరూం నిర్వాహకులు రవీంద్ర కుమార్, లాల్ ప్రసాద్లను అభినందిస్తూ, వారి వ్యాపారం నిరంతరం అభివృద్ధి చెందాలని, వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొంటూ నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ సంస్థ మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాత్ర నాయక్, షోరూం నిర్వాహకుల కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, వెంకట్ రెడ్డి, కొత్త తిరుమల్తో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ గా మీసాల ప్రకాష్ బాధ్యతల స్వీకరణ




**ఉమ్మడి వరంగల్, జూలై12 (నేటి దర్శిని బ్యూరో)**
వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మీసాల ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేలా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలకు, విద్యార్థులకు, యువతకు గ్రంథాలయం విజ్ఞానాన్ని సంపాదించే వనరులను సమకూర్చాలని అన్నారు.

## హయత్ నగర్ లో యూఎస్ మెన్స్ ఫ్యాషన్ స్టోర్ ప్రారంభం



**హయత్ నగర్, జూలై 12 (నేటి దర్శిని):**
హయత్ నగర్--కుంట్లూరు రోడ్ లోనీ,ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా యూఎస్ మెన్స్ ఫ్యాషన్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించారు. బాటసింగారం సర్పంచ్ గౌరీ శంకర్ చారి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌరీశంకర్ మాట్లాడుతూ, హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించేందుకు ఈ స్టోర్ ప్రారంభించడం అభినందనీయమన్నారువ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. స్టోర్ నిర్వాహకుడు సిద్ధు మాట్లాడుతూ, ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్‌గా రూ.1,000కు నాలుగు టీషర్టు లేదా నాలుగు షర్టు లేదా మూడు ఫార్మల్ ప్యాంట్లు అందిస్తున్నామని తెలిపారు. అలాగే బ్యాగీ కాంబోను రూ.699కు, ప్రీమియం షర్టును రూ.599కు ఈ నెల 20వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్‌లో అందిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, కొండోజు సీతయ్య, నరేందర్, బాలు, ఉత్తేజ్, పవన్, యశ్వంత్, భరత్ కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యపురిలో ఎస్ఐఆర్ ప్రక్రియకు బీఆర్ఎస్ సహకారం..

**గణేష్‌పురి, న్యూ ఎంసీహెచ్, మున్సిపల్ కాలనీ వాసులకు ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేసి బీఎల్‌వోలకు దరఖాస్తుల సమర్పణ**



**ఎల్బీనగర్, జూలై 12 (నేటి దర్శిని):**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చైతన్యపురి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్‌పురి, న్యూ ఎంసీహెచ్, మున్సిపల్ కాలనీ ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో స్థానికులకు అవసరమైన పత్రాల పరిశీలన, దరఖాస్తుల పూరణ (పేపర్‌వర్క్), అవసరమైన వివరాల నమోదు వంటి అంశాల్లో నాయకులు సహకారం అందించారు. అనంతరం పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) సమర్పించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో కొనసాగేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంత్, రామకృష్ణ, జలంధర్, పులి కిరణ్, శ్రవణ్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొని స్థానికులకు సహాయం అందించారు.

## నేటి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలి: కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, జులై 12 (నేటి దర్శిని బ్యూరో):**
జిల్లావ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల 2,08,441 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. ఈనెల 13న సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, సమన్వయముతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా అరుద్రా హాస్పిటల్ ప్రారంభోత్సవం




**బి.యన్ రెడ్డి నగర్;జూలై, 12, (నేటి దర్శిని):**
ఉమ్మడి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్‌లో నూతన అరుద్రా హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చైతన్య నగర్ ప్రాంతంలో నూతన ఆసుపత్రి ప్రారంభం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వైద్య సేవల్లో నిబద్ధత, పారదర్శకత పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వైద్యులు, ఆసుపత్రి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఉమ్మడి వరంగల్ ,జూలై 12 (నేటి దర్శిని బ్యూరో):**
ఓటర్ నమోదు, వివరాల సవరణ, ఇంటింటి సర్వే ప్రక్రియను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్, సత్య శారద పరిశీలించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని కొత్త వాడలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడంతో పాటు, ఓటరు వివరాల సవరణను నిబంధనల మేరకు పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

